వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 27 అక్టోబర్ 2024

మార్కెట్ చైర్మన్ పదవికి

ఆశావహులు ఎక్కువే?

రైల్వేకోడూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంలో రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఆశావహులు భారీ ఎత్తున పోటీ పడే పరిస్థితులు మెండుగా ఉన్నాయని మండలంలో చర్చ జరుగుతుంది. ముఖ్యంగా గత 15 సంవత్సరాల తర్వాత తెలుగుదేశం పార్టీ,ఉమ్మడి ప్రభుత్వం రావడంతో మండలంలో ఎవరికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలో అర్థం కాని పరిస్థితులులో రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారని సమాచారం. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కొంతమందిని మాత్రమే నామినేటెడ్ గా ఎన్నుకొని పదవిని అప్పచెప్పేవారు. అయితే ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం ఎవ్వరికి ఇవ్వాలో ఎవరికి ఇవ్వకూడదు అన్న దూల యానంలో రాజకీయ నాయకులు తల మునకలై అవుతున్నారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి మొదటిగా బీసీ కులానికి చెందిన తెలుగుదేశం పార్టీ విధేయుడు కమతం నాగరాజు, అదే విధంగా ఓబులవారిపల్లి మండలం మాజీ మండల అధ్యక్షుడు గంగరాజు వెంకటేశ్వరరాజు, చిట్వేలి మండల సీఎం రాచపల్లి చెందిన సంగరాజు రవికుమార్ రాజు, రైల్వేకోడూరు మండలం కె ఆర్ కండ్రిక రైతు నాయకుడు ఎన్ఎస్ఆర్ లు ముమ్మరంగా ఎవరికి వారుగా ప్రయత్నాల్లో నిమగ్నమైనారని అయితే అధిష్టానం ఎవరిని ఎన్నిక చేస్తారో ఉత్కంఠ భరితంగా సాగుతున్న తరుణంలో చైర్మన్ గిరి ఎవరికి అభిస్తుందో వేచి చూడాల్సిందే.

చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

యర్రగుంట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

పాన్ ఇండియా కంపేర్ చిల్డ్రన్స్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏవీ ప్రసాద్ మరియు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పట్టణంలో 14 నుండి 18సంవత్సరాల పిల్లలు అడోల్స్‌మెంట్ చైల్డ్ లేబర్ గాను గుర్తించుటకు మెకానిక్ షాపులు, హోటల్స్, షాప్‌లు, చిల్లర దుకాణాల వారికి సూచనలుగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అలా చేయకూడదని యజమానులకు హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఇప్పటి నుండి వచ్చే నెల 20వరకు జరుగుతాయని, ఇప్పటివరకు బాల కార్మికులు ఎవరు పని చేయడం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్, మహిళా పోలీస్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటుదాం

- సభ్యత్వ నమోదే అన్ని సమస్యలకు పరిష్కారం
- పులివెందుల నుండి క్రమశిక్షణ ప్రారంభిస్తామన్న సీఎం
- ప్రతి కార్యకర్త బాధ్యతగా సభ్యత్వ నమోదు చేపట్టాలి
- నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

సభ్యత్వ నమోదు అన్ని సమస్యలకు పరిష్కారమని, ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకుని నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన ఆనరు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదు అన్ని సమస్యలకు పరిష్కారమని అన్నారు. ప్రస్తుతం మన నియోజకవర్గంలో 80వేల మందిచే సభ్యత్వం నమోదు చేయించాలని లక్ష్యంగా ఉందన్నారు. ప్రతి గ్రామస్థాయి నుండి ప్రతి నాయకుడు బాధ్యతగా తీసుకుని రాష్ట్రంలోని మన నియోజకవర్గంను ప్రథమస్థానంలో నిలబెడతామన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల బీమా లభిస్తుందన్నారు. గత ఎన్నికల్లో కూడా ప్రతి కార్యకర్త కష్టపడి మెజార్టీ తగ్గించి గెలుపే ప్రధానంగా పనిచేశామన్నారు. రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏంటో ఏమీ సహకారంతో చూపెడతామన్నారు. ప్రత్యర్థి పార్టీ న్యాయం చేసినట్లుగా ప్రతి కార్యకర్తకు న్యాయం చేయలేకపోతున్నానని, అందుకు బలమైన కారణాలు కూడా ఉన్నాయన్నారు. ఎదురుగా వచ్చే శత్రువుతో పోరాడవచ్చని, కానీ వెనుకనుండి వచ్చే శత్రువుతో పోరాడలేమన్నారు. అంతర్గత శక్తులతో పోరాడుతున్నానని, త్వరలోనే మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పులివెందుల నుండి క్రమశిక్షణను ప్రారంభిస్తామన్నారని, పులివెందులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు మాట ఇచ్చారని, సభ్యత్వ నమోదు తరువాత అన్ని సమస్యలు పరిష్కారానికి వస్తాయన్నారు. ఎక్కువ సభ్యత్వం నమోదు చేస్తే మన అధినేత చంద్రబాబునాయుడు కూడా మన పులివెందులపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు. కావున అన్ని సమస్యలకు పరిష్కారం సభ్యత్వ నమోదు అన్నారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రతి కార్యకర్త సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కావున ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పార్థసారథిరెడ్డి, తెదేపా నాయకులు మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, సంజీవరెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న జిల్లాకు రాష్ట్ర రవాణాశాఖామంత్రి

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాక

రాయచోటి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈనెల 27వ తేదీ ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటికి రావడం జరుగుతుంది. ఉదయం 11.30 గంటలకు హైదరాబాదు నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12.40 గంటలకు కడపకు చేరుకుంటారు. పట్టణంలోని ఉమేష్ చంద్ర కల్యాణమండపంలో కడప ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూలు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. మధ్యాహ్నం 2.30 గంటలకు రాయచోటి పట్టణం టి.సుందుపల్లె రోడ్డులో ఉన్న అప్జల్ ఫంక్షన్ హాలులో తమ అభిమాని వివాహ వేడుకలో పాల్గొంటారు. 3 గంటలకు రాయచోటి ఆర్టీసీ బస్టాండులో 8 కొత్త బస్సులను ప్రారంభిస్తారు. 3.30 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూలు,రాయచోటిలో 68వ రాష్ట్ర స్థాయి స్కూలు గేమ్స్ పెడరేషన్ అన్నమయ్య జిల్లా అండర్-17 బాల, బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. 5 గంటలకు లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లె గ్రామంలో గురుస్వామి వెంకటేశ్వర అంగప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు సంబేపల్లె మండలం, రౌతుకుంట గ్రామంలో జరిగే తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.

గుంతలమయమైన ప్రధాన రహదారులు

- గుంతలు కాదు, మృత్యుకుహరాలు - అతివేగంతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- అడుగడుగునా స్పీడు బ్రేకర్లు

రాజంపేట, అక్టోబర్ 25,ప్రభాతవార్త :

కడప చెన్నై జాతీయ ప్రధాన రహదారిలో అడుగడుగునా ఉండేవి గుంతలు కాదు బాబోయ్ మృత్యుకుహరాలు. వాటిలో దిగితే వాహనాలు అదుపు తప్పాల్సిందే. ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు పోవాల్సిందే. ఇలాంటి రోడ్డుపై వాహనాలు అత్యంత వేగంతో వెళుతుంటాయి. వీటి ద్వారా జరిగే ప్రమాదాలతో ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రాజంపేట, రైల్వే కోడూరు మధ్య దూరం 38కిలోమీటర్లు ఉంది. దీనికి గాను 46 స్పీడు బ్రేకర్లు ఉన్నాయి. ఈ మార్గ మధ్యంలో మీటరు నుంచి 3.5 మీటర్ల వరకు రోడ్డు పై ఏర్పడిన గుంతలు సుమారు 1864 ఉన్నట్లు తెలిసింది. అయితే సంబంధిత అధికారులు వీటి పట్ల చేపట్టే మెంటేనెన్స్ సరిగా లేకపోవడం భారీ వాహనాలు మోతాదును మించి లోడుతో వెళ్లడం వల్లనే ఈ ప్రధాన రహదారి బద్దలు బద్దలైంది. కనీసం 10 మీటర్లు దూరం కూడా రోడ్లు సరిగా లేకుండా మోకాళ్ల లోతు గుంతలతో ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నట్లు చెప్పవచ్చు. అతివేగంతో వచ్చే వాహనాల కోసం ప్రజలు ప్రమాదాలను అరికట్టేందుకు ఎక్కడ పడితే అక్కడ స్పీడు బ్రేకర్లను కూడా నిర్మించుకున్నట్లు తెలుస్తోంది. అనుకున్న సమయానికి గమ్యం చేర్చేందుకు నిర్మించుకున్న హైవే రోడ్డు అడుగడుగునా గుంతలతో అబాసుపాలు కాగా తప్పలేదు. సంబంధిత అధికారులు శాస్వతమైన మరమ్మత్తులు చేపట్టి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో

రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

రాయచోటి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

రాయచోటిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, మరియు సిబ్బంది పాల్గొని రహదారి భద్రతా నియమాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.విశ్వనాథన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. రహదారిపై బాధ్యతతో వ్యవహరించడం మన ప్రాణాలను రక్షించడమే కాకుండా ఇతరులను కూడా కాపాడగలదని వివరించారు. ప్రిన్సిపల్ శివశంకర్ రహదారి భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువతలో రహదారి భనరదతా చైతన్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సుధాకర్ ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను వివరించి సమాజ సేవలో రహదారి భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. భద్రతా నియమాలపై ప్రత్యేక ప్రదర్శనలు, పోస్టర్లు, వీడియోలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం చివర్లో విద్యార్థులు రహదారి నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేసి రహదారి భద్రతలో తాము బాధ్యత వహించేందుకు సిద్ధమని తెలిపారు.

ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

- సిద్దవటం ఎస్సై చిరంజీవి

సిద్దవటం, అక్టోబరు 26, ప్రభాతవార్త:

ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారు నగదు రికవరీ చేసినట్లు సిద్దవటం సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ 25వ తేదీ మధ్యాహ్నం సమాచారం రావడంతో సిద్దవటం, భాకరాపేట రోడ్డు మార్గాన, వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. సాయంత్రం 4 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వస్తూ మమ్మల్ని చూసి వారు పారిపోవుటకు ప్రయత్నించగా వారిని చుట్టిముట్టి పట్టుకొని విచారణ చేశామన్నారు. బద్వేలు టౌన్ కుమ్మరి కొట్టాలు, గుంతపల్లిలో నివాసం ఉంటున్న అట్లూరు మండలం, చలంగారిపల్లె గ్రామానికి చెందిన గుమ్మాల వెంకట సుబ్బయ్య, ప్రస్తుతం కడప నగరం తిలక్‌నగర్, జగనన్న కాలనీ నివాసి, అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం అత్తిరాల గ్రామానికి చెందిన గొర్ల కుమార్ అలియాస్ అమర్‌రాజ్ కుమార్‌ని సిద్దవటం పోలీసు స్టేషన్ పరిధిలో మాధవరం గ్రామంలో రాత్రి పూట ఇంటి కన్నం నేరంలో ముద్దాయిలుగా గుర్తించామన్నారు. దొంగతనాలలో పాల్గొన్నట్లు వారు స్వతహాగా ఒప్పుకోవడం జరిగిందన్నారు. వారి నుంచి సిద్దవటం, కలవాయి ఓడీసీ ఏసులో వారి వద్ద నుంచి 96 గ్రాముల బంగారు ఆభరణాలు, ముక్కు పుడకలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారు రూ.6.72లక్షలు ఉంటుందన్నారు. ఏపీ 26 బీసీ 7988 నెంబరు గల ఆపాచి మోటారు సైకిల్ రికవరీ చేసుకొని తదుపరి కేసులలో రికవరీ నిమిత్తం సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలపడం జరిగిందన్నారు. పట్టుబడిన ముద్దాయిలను సిద్దవటం కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు. గతంలో కూడా వీరిద్దరు నేరస్థులపై కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో కేసులు ఉండి పోలలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొదటి ముద్దాయి వెంకట సుబ్బయ్య ఎర్రచందనం దొంగతనం కేసులలో అనేక సార్లు పట్టుబడి అతనిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు శిక్ష వేయడం జరిగిందన్నారు. 2వ ముద్దాయి గొర్ల కుమార్ అలియాస్ అమర్‌రాజ్‌కుమార్ నెల్లూరు, విజయవాడ, తూ.గో, తిరుపతి, ప్రకాశం, మైదుకూరు తదితర ప్రాంతాల్లో ముద్దాయిలుగా ఉన్నాడన్నారు. సరూర్ నగర్ పీఎస్ కేసులో ఇతనికి శిక్ష పడినట్లు సిద్దవటం ఎస్సై తెలిపారు.

మహిళా చేయూత మార్ట్‌కి

ప్రభుత్వ వాటా ధనం ఎక్కడో...

ఖాజీపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలంలో అట్టహాసంగా 28.11.2022తేదిన మహిళా చేయూత మార్ట్‌ని ప్రారంభించారు. కేవలం పొదుపు వరకే కాకుండా వ్యాపార రంగంలో కూడ మహిళల్ని భాగస్వాములని చేస్తూ తద్వార మహిళల ఆర్థిక ఎదుగుదలకి దోహదపడాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ మహిళా మార్ట్‌లో 820 పొదుపు సంఘాల నుండి దాదాపు 24లక్షల రూపాయలు సేకరించి మార్ట్ ప్రారంభించారు. ఆర్థిక సంవత్సరం ముగిసిన ఆడిట్ నిర్వహించి మార్ట్ యొక్క స్థితిగతులని గ్రూప్ సంఘాలకి వివరించకపోవడంతో వైకాపా కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాల్ని సేకరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మెన్ పివి రాఘవరెడ్డి, ఏటూరు ఏనుగు శివారెడ్డిలు మాట్లాడుతూ మహిళా మార్ట్ ప్రారంభించినప్పటి నుండి సెప్టెంబర్ వరకు అన్ని ఖర్చులు పోనూ 11లక్షల పై చిలుకు ఆదాయం మార్ట్‌కి లభించిందని, ఆ ఆదాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ఆడిట్ తర్వాత పెట్టుబడి దారులు అయిన 820 గ్రూప్‌లకి పంచుతామని అధికారులు తెలిపారని తెలియజేశారు. కాగా ఖాజీపేట మహిళా మార్ట్‌తో పాటుగా ప్రారంభించిన కమళాపురం, పోరుమామిళ్ల, చింతకొమ్మదిన్నె, వేంపల్లి మండలాలకు ప్రభుత్వ వాటా ధనం కింద ప్రభుత్వం 20లక్షలు విడుదల చేసిందని ఖాజీపేట మహిళా మార్ట్‌కి సైతం ప్రభుత్వం ప్రభుత్వ పెట్టుబడి నిధులు విడుదల చేసి మార్ట్ ఆదాయాన్ని పెంచి మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో వైకాపా కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళిమోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మెన్ పి.వి రాఘవరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు ఏటూరు ఏనుగు శివారెడ్డి, కాంట్రాక్టర్ దుగ్గిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించడమే లక్ష్యం - ఏజీఎం నాగిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

కొత్తపల్లి రింగ్ రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలోని యాజమాన్యం గణిత శాస్త్రానికి సంబంధించిన 300 సూత్రాలను అవలీలగా చెప్పగలిగే పిల్లలను తయారు చేసి ప్రపంచ రికార్డు ఈ నవంబర్ నెలలో సాధించబోతున్నారని చెప్పడానికి గర్వకారణంగా ఉందని ఏజీఎం నాగిరెడ్డి మరియు ప్రిన్సిపాల్ తమాలి పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్రానికి సంబంధించిన మేధా శక్తి మెరుగు పడుతుందని, ఈ తరం పిల్లలకు గణిత శాస్త్రం అంటే ఒక రకమైన భయం ఏర్పడుతుందని సులువుగా చేసే లెక్కలను కూడ తమ మెదడుకు పదును పెట్టకుండా భూతద్దంలో చూస్తూ ఇతర ఎలక్ట్రికల్ సాధనాలపై ఆధారపడుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లల నుంచి దూరం చేయడానికి గణిత శాస్త్రం మీద పట్టును ఏర్పరచడానికి శ్రీ చైతన్య యాజమాన్యం చేస్తున్న అద్భుతమైన ప్రయత్నం అని ఇందులో భాగంగా మా పాఠశాలలో చదివే ప్రైమరీ విభాగానికి సంబంధించిన మొత్తం 15మంది ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు.

విద్యుత్ మోటార్ల వద్ద వైర్లు చోరీ - రైతుల ఆందోళన

దువ్వూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మదిరేపల్లె, చిన్న సింగన పల్లె, చల్లబసాయి పల్లె, మనేరాం పల్లె, గుడిపాడు, పెద్ద సింగన పల్లి గ్రామాలలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతుల మోటార్ల వైర్లను దొంగలు కత్తిరించుకొని చోరీ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి తరువాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న మోటార్ల వయర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. 45 నుంచి 50వరకు మోటార్ వైర్లను కత్తిరించుకొని తీసుకువెళ్లారు. రైతులు పంటలు వేసుకొని పంటకు నీరు కట్టుకునే సమయంలో ఇలా మోటార్ వయర్లు కత్తిరించుకొని తీసుకువెళ్లడంతో రైతులు భయాందోళనలకు గురౌతున్నారు. ఒక్కొక్క మోటారుకు 3000 నుంచి 4000రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలా దొంగలు సంవత్సరానికి రెండు, మూడు సార్లు మోటార్ వైర్లను కత్తిరించి తీసుకువెళ్లడంతో రైతులు ఆందోళనకు గురౌతున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత ఎండలకు రైతులు నీరు కట్టుకునే సమయంలో మోటారు వయర్లను తీసుకెళ్లడంతో రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. చిన్న సింగనల్లె, చల్లబసాయి పల్లె, మనేరాం పల్లె గ్రామాల్లోని మోటార్ల వైర్లను గత మూడు నెలల నుంచి ఇది మూడో సారి దొంగలు కత్తిరించుకొని పోయారని రైతులు ఆందోళణ చెందుతున్నారు. ఈ దొంగలను గుర్తించి పట్టుకోవాలని రైతులు అటు పోలీసులను వేడుకుంటున్నారు.

బీజేపి 10కోట్ల సభ్యత్వం మైలురాయి రికార్డు

పార్లమెంట్ అధ్యక్షుడు సాయి లోకేష్

రాజంపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదస్యతా పరువులో భాగంగా 10 కోట్ల సభ్యత్వాలు మైలురాయి రికార్డు అని పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సాయి లోకేష్ అన్నారు. జాతీయ స్థాయిలో బారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాజంపేట బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్‌లో జిల్లా అధ్యక్షుడిగా తొలి క్రియాశాలక సభ్యత్వం సాయి లోకేష్ రాజంపేట రూరల్ మండలం నుండి స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ విజయం నరేంద్ర మోడి ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించి ప్రపంచంలోనే భారతదేశాన్ని పెద్దన్న పాత్ర పోషించే దిశగా నడిపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కూడ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంలోని నరేంద్ర మోడి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ నాలుగు నెలల కాలంలో విరివిగా సాయం అందించడం రాష్ట్రం పట్ల నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల ప్రజలు ఆకర్శితులై రాష్ట్రంలో కూడ లక్షలాది మంది భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు, రాజంపేట రూరల్ క్రియాశీలక సభ్యత్వ ప్రముఖ వై.సురేష్ రాజు, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ ఆహ్మద్, యం. రమణయ్య, జిల్లా కార్యదర్శులు తోట శ్రీనివాస ధీరజ్, నరేంద్ర రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత, నారాయణ వర్మ, తోట రామయ్య, తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం సభ్యత్వ నమోదుకు శ్రీకారం

రాజంపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

టిడిపి శాశ్వత కుటుంబ సభ్యుడిగా తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సభ్యత్వం తీసుకొని శనివారం అన్నమయ్య జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత సభ్యునిగా సభ్యత్వం పొందడం ఆనందంగా ఉందని, అలాగే ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకొని టిడిపి కుటుంబ సభ్యునిగా చేరాలని ఆయన కోరారు. సభ్యునిగా చేరిన ప్రతి ఒక్కరికి టిడిపి కుటుంబ పెద్దగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడ భరోసా లభిస్తుందని, కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీలో సభ్యులుగా చేరడం గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యత్వాన్ని దగ్గుపాటి మణి, కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, గండికోట గుల్జార్ బాష, ఎద్దుల విజయసాగర్, రేవూరి వేణుగోపాల్, గాలివీటి సీమ తదితరులు తీసుకున్నారు. అలాగే మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు తన కార్యాలయంలో పలువురికి సభ్యత్వ నమోదు చేయడంతో పాటు తాను కూడ సభ్యత్వాన్ని తీసుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ బల్యాల కార్యాలయంలో పార్టీ మైనార్టీ నేత అబూబకర్‌తో పాటు పలువురు సభ్యత్వాన్ని తీసుకున్నారు.

బెల్టు షాప్ నిర్వాహకులు అరెస్ట్

ముద్దనూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సీఐ దస్తగిరి ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల గ్రామం నందు అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తున్న భూమిరెడ్డి వెంకట్ ప్రతాప్ రెడ్డిని మరియు ఉమ్మాండ్లపల్లె గ్రామానికి యామవరం మునుస్వామి దగ్గర 8 కోటర్లు శనివారం నాడు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 180ఎంఎల్ 29క్వార్టర్ బాటిల్‌లను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారని సీఐ తెలిపారు. పత్రిక విలేకరులతో సీఐ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘీక కార్య కలాపాలు మరియు అక్రమ బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మట్కా. గ్యాంబ్లింగ్, అక్రమ బెల్టు షాపు నిర్వహించే వారిపైన సమాచారం ఇవ్వాలని ప్రజలను సీఐ కోరారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కాశినాయన, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):
పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లె పంచాయతీలోని చిన్న కప్పలపల్లెలోశ్రీ రామ సాయి సేవా సమితి మరియు ప్రగతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ సహకారంతో శనివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో డాక్టర్ మౌనికరెడ్డి, చిత్తా అమితారెడ్డిలు 300 మందికిపైగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఫౌండర్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వైద్యం అందించేందుకు ఆయా ఫౌండేషన్‌లకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టపాసుల వ్యాపారులు నిబంధనలు పాటించాలి

చిట్వేలి, అక్టోబరు 26, ప్రభాతవార్త:
దీపావళి పండగ సందర్భంగా టపాసులు విక్రయించే వ్యాపారదారులు నిబంధనలు పాటించాలని చిట్వేలి తహసీల్దారు మోహన్‌కృష్ణ తెలిపారు. శనివారం టపాసుల విక్రయించేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. 12 షాపులకు అనుమతి లభించిందన్నారు. లాటరీ పద్ధతిలో షాపుల నెంబర్లను కేటాయించారు. షాపుల మధ్య దూరం 3 మీటర్లు ఉండాలన్నారు. మంటలు వ్యాపిస్తే ఆర్పేందుకై నీటిని, ఇసుకను, నివారణ యంత్రాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో వ్యాపారాలు నిర్వహించాలని దుకాణదారులకు ఎమ్మార్వో మోహన్ కృష్ణ సూచించారు.

సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఎండిఓ

ముద్దనూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:
ముద్దనూరు టౌన్‌లోని మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం నాడు ఎండిఓ ముకుంద రెడ్డి ప్రజా ప్రతినిధులతో మండలంలోని సమస్యలపై మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం, విద్యుత్, ప్రకృతి వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరు, గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు మండలంలోని 19పంచాయతీలలో ఉన్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు మీటింగ్ నిర్వహించారు. ఏ సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని ప్రజలకు మరియు మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మరియు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

చిన్నారుల స్నేహం ..

కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరి తోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి. తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి.కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయత్నించమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది.

గాజు వ్యర్థాలతో అందమైన కళారూపాలు

భూమిపై పెరిగిపోతోన్న వ్యర్థాల్లో.. ప్లాస్టికే కాదు.. గాజు శాతమూ ఎక్కువే. పైగా ఇవి మట్టిలో కలవడానికీ వేల ఏళ్ల పడుతుందట. ఈ విషయమే నోయిడాకు చెందిన మాధురీ బాలోడీని ఆలోచించచేసింది. దీంతో పెద్దఎత్తున పోగవుతోన్న ఈ సీసాలను సేకరించి అప్‌సైక్లింగ్ ఆర్ట్ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. వాటిని దేశవిదేశాలకు ఎగుమతి చేస్తూ ఆదాయం అందుకుంటున్నారు. మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మాధురి బాలోడీది నోయిడా. అక్కడే పుట్టిపెరిగా రామె. స్కూలు, కాలేజీ రోజుల్లో తను సాధారణ విద్యార్థే అయినా.. భవిష్యత్తుని వ్యాపార రంగంలో నిర్మించుకోవాలన్న తపనే తనని ఐఐఎమ్ బిజినెస్ స్కూల్లో పాఠాలు వినేలా చేశాయి అంటారామె. మనదేశంలోనే ఏటా మూడు విలియన్ టన్నుల గాజు వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిల్లో 40 శాతం మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి. మిలిగినవి వ్యర్థాలుగా మారిపోతున్నాయి. ఈ విషయం తెలిశాక.. గాజుని పునర్వినియోగించే మార్గాలను వెతికా. ఇందుకోసం అప్పటికే మీడియా రంగంలో పనిచేస్తున్న నేను ఉద్యోగాన్నీ వదిలేశా అని చెబుతారు మాధురి. స్నేహితుడు అమిత్ సింగ్‌తో కలిసి 2012లో ఆవిడ పొయెట్రీ ఆర్ట్ ప్రాజెక్ట్‌ని ఆరంభించారు. కాస్త సృజన, అభిరుచి ఉండాలే కానీ, ఏవస్తువునైనా అద్భుతమైన కళాఖండంగా మార్చేయొచ్చు. ఇందుకోసం చెత్త సేకరించే వ్యక్తులూ, డీలర్లను సంప్రదించారు.

బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, కేరళ వంటి అనేక రాష్ట్రాల నుంచి వీటిని సేకరిస్తున్నారు. ఆపై వాటిని శుభ్రం చేసి చూడముచ్చటైన ఆర్ట్‌పీస్‌లుగా, కిచెన్ ఐటెమ్స్‌గా తీర్చిదిద్దుతున్నారు. వాటిల్లో ల్యాంప్‌లు, క్రాఫ్ట్ క్లాక్‌లు, వాల్ ఆర్ట్ బ్యాగులు, ప్లాంటర్లు వంటివెన్నో ఉన్నాయి. అంతేనా, 140 టనుననల వ్యర్థాలను వినియోగవస్తువులుగా మార్చినందుకు 'లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకున్నారు. ఈ ప్రొడక్ట్స్‌ని కస్టమైజ్డ్ గిఫ్ట్‌లుగా,

కార్పొరేట్ కానుకలుగానూ అందిస్తున్నారు. టాటా, బాంబే సాఫైర్, ఫెర్నాన్డ్ రిచర్డ్, డిఎల్ఎఫ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా, అమెజాన్, గ్రాండ్ హయత్‌వంటి వెయ్యికిపైగా ప్రముఖ సంస్థలెన్నో కవి ప్రాజెక్టుకి క్లయింట్లగా ఉన్నాయి. మార్పు కోసం ఆలోచిస్తే సరిపోదు. ముందు మనమే మారాలి అనే మాధిరి ప్రస్తుతం దేశంలోని యూఎన్‌డిపి సస్టైనబుల్ స్టార్టప్స్‌కి మెంటార్‌గానూ వ్యవహరిస్తున్నారు.

ప్రధాని చేతులమీదుగా అవార్డు

పట్టుమని పది నిమిషాల్లో సంప్రదాయ వంటల్నీ, క్షణాల్లో స్ట్రీట్ చాట్స్‌నీ వండి వడించేయగలదు. అతి తక్కువ దినుసులతో ఈమె చేసే వంటకాలకు కోట్లమంది ఫిదా అవుతున్నారు. అందుకే ఈ ఏడాది బెస్ట్ క్రియేటర్‌గా ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డునీ అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ పట్టికలోనూ స్థానం సంపాదించింది 41 ఏళ్ల కబితాసింగ్.

ఉత్తర, దక్షిణాది వంటకాలన్నీ సులువుగా చేయడం అమ్మ నుంచి నేర్చుకున్నాను అని చెప్పే కబితాసింగ్‌ది పుణె. చిన్నప్పటి నుంచి వంటపై ఆసక్తి. తల్లికి వంటగదిలో సాయాన్నీ అందించేది. ఆ తర్వాత చదువు, ఉద్యోగంతో బిజీ అయ్యింది. 2009లో పెళ్లై భర్తతో లండన్ వెళ్లడంతో కబితాసింగ్‌కు ఉద్యోగంలో విరామం దొరికింది. కొత్త వంటకాలను నేర్చుకోవడం మొదలుపెట్టా. అయిదేళ్ల తర్వాత ఇండియాకు తిరిగొచ్చాం. మా అబ్బాయి స్కూల్‌కెళ్లిన తర్వాత నాకు మళ్లీ సమయం దొరికింది. తిరిగి ఉద్యోగానికి వెళ్లడమంటే బాబు సంరక్షణ చూసుకోవాలి. దాంతో నా చిన్నప్పటి అభిరుచికి పెద్దపీట వేసి వంట వీడియోలు చేయాలనుకున్నా.2014లో 'కబితాస్‌కిచెన్' పేరుతో యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించా. వంట పరిచయం లేనివాళ్లకు అర్థమయ్యేలా వంట చేసి చూపించడంతోపాటు, వాళ్లడిగే సందేహాలూ తీర్చేదాన్ని. ఆ తర్వాత వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్, సలహాలు తీసుకుంటూనే, వాళ్లు కోరిన వంటకాలు చేసిచూపించేదాన్ని. సీజన్‌కు తగిన, పండగలకు సంబంధించిన వాటినీ వీడియోల్లో జత చేస్తుంటా. అలాగే ట్రెండింగ్‌లో ఉన్నవాటితోపాటు కొన్ని ప్రత్యేక వంటకాలు చేసి వారానికి మూడు వీడియోలు పోస్ట్ చేసేలా ప్రణాళిక వేసుకున్నా. అలా మా వంటింట్లోనే మొదట ఫోన్ కెమెరాలో నేను తీసిన వీడియోలకు అభిమానులు పెరిగారని గురుతు చేసుకుంటుందీమె.

స్థానాన్ని దక్కించుకుని.... కబితాసింగ్ తన వంటకాలతోపాటు సబ్జీ, చికెన్, పావ్‌బాజీ మసాలాలను తయారుచేసి ప్రచారమైన చేస్తోంది. దీనికి దేశవ్యాప్తంగా మార్కెట్‌లో మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, వంటింట్లో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంటి చిట్కాలు, ప్రతి పదార్థాన్ని వృథా కాకుండా నిల్వ చేయడమెలాగో కూడా చెబుతోందీమె. మొదట్లో వ్యాపారవేత్తగా ఉన్నా క్రమేపీ నయా ఆలోచనలతో కంటెంట్ క్రియేటర్‌గా మారిన కబితాసింగ్ ఈ ఏడాది ఫుడ్ క్యాటగిరిలో 'బెస్ట్' క్రియేటర్ అవార్డును ప్రధాని మోదీ చేతులమీదుగా అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ క్రియేటర్స్ పట్టికలో స్థానాన్నీ దక్కించుకుంది. ప్రస్తుతం ఈమె వంట వీడియోలకు యూట్యూబ్‌లో 1.39 కోట్లమంది సబ్‌స్క్రైబర్లు, ఇన్‌స్టాలో కోటి మంది పాలోయర్లున్నారు. మనసుకు నచ్చింది చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అప్పుడు ఏ రంగంలోనైనా విజయం దరిచేరుతుంది. అంతేకాదు, అది మరికొందరికి మనల్ని స్ఫూర్తిగా నిలబెడుతుందని చెబుతుందీమె.

అమ్మాయి తలలో పేలా?

చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

తడి లేకుండా.. ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

పేలు లేకుండా... తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

నిగనిగలాడేలా: కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచురల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి.

మహారాష్ట్రకు మృతదేహం తరలించేందుకు

ఆకేపాటి సహాయం

రాజంపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:
రాజంపేటలో మృతి చెందిన మహారాష్ట్రకు చెందిన రామ్‌సింగ్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడానికి డబ్బులు లేకపోవడంతో 30వేల రూపాయల ఆర్థిక సహాయం పార్టీ నాయకులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి శనివారం అందజేశారు. పేదల పట్ల తనకున్న దాతృత్వాన్ని చాటుకున్నారని మృతుని కుటుంబసభ్యులు అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాపినేని విశ్వనాథ్ రెడ్డి, సుబ్బరాజు, నవీన్ గుప్త, దాసరి పెంచలయ్య, దండు గోపి, అమరా, చికెన్ శ్రీను, శేఖర్, పెంచల్ రెడ్డి, యన్.టి.ఆర్ కాలనీ హరి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

చిట్వేలి, అక్టోబరు 26, ప్రభాతవార్త:
చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి కొండయ్య శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపీ, కాన్పుల రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న ముందస్తు చర్యలను వైద్యులు అన్సారి, సల్మాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అనారోగ్య బాధితులను గుర్తించాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం బొగ్గు కమిటీలో ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కేంద్ర మంత్రిత్వ శాఖల కమిటీల్లో రాజంపేటకు చెందిన రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డికి స్థానం దక్కింది. కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖల్లో కమిటీలను ప్రకటించింది. అందులో భాగంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ సంప్రదింపుల కమిటీలో రఘునాథ రెడ్డిని సభ్యునిగా నియమించింది. కేంద్ర ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైసీపీ తరపున బొగ్గు గనులకు సంబంధించి చిత్తశుద్ధితో పనిచేస్తానని రఘునాథ రెడ్డి అన్నారు. అలాగే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి హోం మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీలో సభ్యునిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది.

మినుము పంట పరిశీలన

కమలాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:
కమలాపురం మండల పరిధిలోని కొండాయపల్లె గ్రామంలో ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా.వీరయ్య మరియు ప్రభాకర్‌రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కడప ఎస్ఎంఎస్ మానస మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి పర్యటించి మినుము పంటలను పరిశీలించారు. ఈ మినుము పంటలో అధిక వర్షాల వలన పంటలో పసుపు వర్ణం ఆకులు రావడం గమనించి మినుము పంటలో పై పాటుగా 19:19:19 ఎరువు 1 కేజీ ఎకరాకు మరియు ఫార్ములా 4ను 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన పోషకాలు మొక్కలకు అంది పంట పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. మినుములో లద్దె పురుగు వలన ఆకులను నష్టపరచడం గమనించి లద్దె పురుగుల నివారణకు ఎమా మెక్టిన్ బెంజోఏట్ వంద గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. శనగ పంటకు ఆఖరి దుక్కిలో ఎరువులు వేసి చాలా రోజులు కావడం వలన నత్రజని ఎరువును మరలా యూరియా 10 కేజీలు, పొటాష్ 15 కేజీలు ఎకరాకు వేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా శనగ పంటలో విత్తనశుద్ధికి టేబుకొనజోల్ 1.5 గ్రాములు కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సరస్వతి, వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేశ్వర్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు టిడిపి బిసి నాయకులు శ్రీ కృష్ణాలయ యాదవ సేవాకమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రొద్దుటూరు పట్టణంలో నిరాశ్రయులకు, పాదచారులకు, ప్రయాణీకులకు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి శనివారం రోజు 1000మందికి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అన్నదాత సుఖీభవ అంటూ చల్లా రాజగోపాల్‌ను అభినందించారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర యాదవ్, ప్రసాద్ బింగి, శివ, యేసునాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు, బిసి నాయకులు రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

సయ్యద్ మస్తాన్‌బీ, తండ్రి సయ్యద్ సాదక్ వలి, పాలెంగొల్లపల్లె, బి.యర్రగుడి లక్కిరెడ్డి పల్లె మం. అన్నమయ్య జిల్లా, 516257, నా పోస్‌పోర్టు నెం. X0901313 గల పాస్‌పోర్టు పో యినది. దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు గాని, ఫోన్ నెం. 9989589950 కు తెలపగలరు.

సర్టిఫికెట్స్ పోయినవి

వల్లూరు నీరజారెడ్డి తండ్రి వల్లూరు బాలకృష్ణారెడ్డి అడ్రస్ నెం. 1-144, రామచంద్రాపురం, కొండూరు, పెండ్లిమర్రి మం. కడప జిల్లా. ఏపి. నా డిగ్రీ రిజిష్టరు నెం. 0320051082 ప్రొవిజన్ సర్టిఫికెట్, ఒరిజనల్ మార్కులిస్టు, సర్టిఫికెట్స్ అన్ని నందిమండలం నుండి కడపకు బస్సులో ప్రయాణిస్తుండగా నా బ్యాగు పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేగలరు.

సర్టిఫికెట్స్ పోయినవి

వల్లూరు నీరజారెడ్డి తండ్రి వల్లూరు బాలకృష్ణారెడ్డి అడ్రస్ నెం. 1-144, రామచంద్రాపురం, కొండూరు, పెండ్లిమర్రి మం. కడప జిల్లా. ఏపి. నా ఇంటర్మీడియట్ రిజిష్టరు నెం. 1909218691 ఒరిజనల్ మార్కులిస్టు, సర్టిఫికెట్స్ అన్ని నందిమండలం నుండి కడపకు బస్సులో ప్రయాణిస్తుండగా నా బ్యాగు పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేగలరు.

సర్టిఫికెట్స్ పోయినవి

వల్లూరు నీరజారెడ్డి తండ్రి వల్లూరు బాలకృష్ణారెడ్డి అడ్రస్ నెం. 1-144, రామచంద్రాపురం, కొండూరు, పెండ్లిమర్రి మం. కడప జిల్లా. ఏపి. నా పదవ తరగతి రిజిష్టరు నెం. 1722100188 ఒరిజనల్ మార్కులిస్టు, సర్టిఫికెట్స్ అన్ని నందిమండలం నుండి కడపకు బస్సులో ప్రయాణిస్తుండగా నా బ్యాగు పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేగలరు.

మున్సిపల్ టిపిఓగా జకీరాఖాతూన్

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారిగా(టిపిఓ) జకీరా ఖాతూన్ నియామకం అయ్యారు. గతంలో ఇక్కడ టిపిఎస్‌గా ఉన్న మురళీకృష్ణ బి.కొత్తకోట నగర పంచాయితీకి బదిలీ అయ్యారు. చిత్తూరు కార్పోరేషన్‌లో టిపిఓగా ఉన్నన జకీరాఖాతూన్ సాధారణ బదిలీల్లో భాగంగా మదనపల్లె మున్సిపాలిటికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటిలో అక్రమ కట్టడాల నియంత్రణకు చర్యలు తీసుకొంటానన్నారు. మున్సిపాల్ ఆదాయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ ఆస్థులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మదనపల్లె హౌసింగ్ డిఈగా రమేష్‌రెడ్డి

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

మదనపల్లె గృహనిర్మాణశాఖ డిఈగా రమేష్‌రెడ్డి నియామకం అయ్యారు. గతంలో ఇక్కడ డిఈగా ఉన్న రామస్వామిరెడ్డి నాలుగు నెలల క్రితం పదవీవిరమణ పొందడతో ఇన్‌చార్జ్ డిఈగా దీనదయాల్‌రాజు కొనసాగారు. పలమనేరులో డిఈగా ఉన్న రమేష్‌రెడ్డిని మదనపల్లికి బదిలీ చేయడంతో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గృహ నిర్మాణశాఖలో పేదల ఇళ్ళ నిర్మాణ వేగవంతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇండ్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

మొక్కలు విరివిగా పెంచండి : ఎమ్మెల్యే

మొక్కలు నాటుతున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

పట్టణంలో మొక్కలు విరివిగా పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు బుగ్గకాలువ నందు మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు విరివిగా పెంచినపుడే పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చునన్నారు. వార్డుల్లో కొత్తగా నిర్మించే భవనాల వద్ద కూడా మొక్కలు విధిగా నాటే విధంగా అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూలకుంట్ల హరిబాబు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, కిట్టన్న, రామాంజులు, చంద్రశేఖర్, బాలు, మహేష్, చంద్రా, సచివాలయ ఉద్యోగులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

కర్నాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు ఓ వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లె వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని బెంగుళూరు రోడ్డు, నక్కలదిన్నె తాండాలో అక్రమంగా కర్నాటక మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి సోదాలు చేయగా శంకర్‌నాయక్(35) సిద్దంగా ఉంచిన 52 కరఆన్నటక సిల్వర్ కప్ 90ఎంఎల్ మద్యం టెట్రా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వీరిఐ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఈదాడుల్లో ఎస్ఐ ఆన్సర్‌బాషా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు

- టెంకాయ కొట్టి ప్రారంభించిన టీడీపీ నాయకులు డా.లక్ష్మీప్రసాద్‌రెడ్డి

గాలివీడు, అక్టోబర్ 26(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని స్థానిక హౌసింగ్ కార్యాలయం వద్ద నీటిసౌకర్యం కోసం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి బోరు వేయించారు. శనివారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అధికంగా నీటిసమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో బోరు వేసి మోటారు బిగించి శాశ్వత నీటిసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటిసమస్య ఉండకూడదనే ఉద్దేశ్యంతో అవసరమైన గ్రామాల్లో బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. నీటిసమస్య ఉన్న ప్రాంతంలో బోరు వేసి గ్రామానికి నీటిసరఫరా చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ ఉపాధ్యక్షులు కేడెం లక్షుమయ్య, మాజీ సర్పంచులు మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు, టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గీదర ధర్మారెడ్డి, చెన్నయ్య, మారువేని ఆనందకుమార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మిట్టేనాయక్, కుమార్‌రెడ్డి, రామాంజులు, సాయినాథ్‌రెడ్డి, మల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సూరి, రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

పీలేరు, అక్టోబరు 26 ప్రభాతవార్తః

మండలంలో యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు యూటీఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షులు ఎన్.శివారెడ్డి తెలిపారు. శనివారం స్తానిక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తిచేసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంతో పాటు విద్యారంగ అభివద్ధికి ఎనలేని కషిచేస్తూ రాష్ట్రంలో లక్షకుపైగా సభ్యత్వంతో మేటి సంఘంగా ఉందని చెప్పారు. అనంతరం యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పీలేరు యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కుమార్‌రాజా, గౌరవాధ్యక్షులు ఆంజిరెడ్డి, సహాధ్యక్షులు మస్తాన్, నాగరత్నమ్మ, జిల్లా కార్యదర్శులు శివారెడ్డి, అక్రంబాషా, అలివేలు, విశ్వనాదరెడ్డి, రమణయ్య, సుధాకర్, మండల కౌన్సిలర్‌గా విజయ్‌కుమార్, సిద్దప్ప, గోపాల్‌రెడ్డి, భాస్కర్, సుధాకర్, మునిరెడ్డి, హరినాథ్, రమణయ్య, సుబ్రమణ్యం లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్‌బాష, ఆర్థిక కార్యదర్శి చంద్రశేఖర్, తిరుపతి జిల్లా రాష్ట్ర కార్యదర్శి సదాశివరెడ్డి, నాయకులు అక్రంబాషా, ఈశ్వర, మహేంద్ర, రాధాకష్ణ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే టీఎన్‌టీయూసీ ధ్యేయం

పీలేరు, అక్టోబరు 26 ప్రభాతవార్తః

స్థానిక డిపో కార్యాలయ ఆవరణంలో ఏపీపీటీడీ కార్మిక పరిషత్ తెలుగుదేశం అనుబంధ సంఘం టీఎన్‌టీయూసీ డీపో కార్యదర్శి సురేంద్ర, డిపో ప్రెసిడెంట్ వలి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా తెదేపా మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, తెదేపా రాజంపేట పార్లమెంటరీ సమన్వయకర్త కోటపల్లె బాబురెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, లడ్డూజాఫర్, సూరి తదితర తెదేపా నాయకులు పాల్గొని మాట్లాడుతూ టీఎన్‌టీయూసీ నూతన యూనియన్ గౌరవాధ్యక్షులు అమరనాధరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ జెండాను అమరనాధరెడ్డి ఆవిష్కరించారు. నూతన కమిటీని డీఎం బండ్లకుమార్ పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్.ఎం.వలి, ఛైర్మన్ ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేజీఆర్ నాయుడు, జాయింట్ సెక్రటరీలు రవీంద్ర, కోశాధికారి రఘుపతినాయుడు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

పులివెందుల రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

పులివెందులలోని మార్కెట్‌యార్డులో ఉన్న రైతు బజారులో ఖాళీగా ఉన్న 22 స్టాల్స్, 13 దుకాణగదుల్లో దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్టేట్ అధికారిణి బి.రుచిత తెలిపారు. శనివారం రైతుబజారులో ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు నిర్ణయించిన బాడుగ ప్రకారం ఇక్కడ ఖాళీగా ఉన్న స్టాల్స్, దుకాణాల్లో పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, ఇతరత్రా దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి కలిగిన వారు 15 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు పనివేళల్లో రైతుబజారులో సంప్రదించాలని ఎస్టేట్ అధికారిణి రుచిత కోరారు.

విద్యుత్‌ఛార్జిల విషయంలో మాట తప్పిన చంద్రబాబు

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

విద్యుత్ ఛార్జిల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పిందని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జిలను పెంచము, తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాగా విద్యుత్‌ఛార్జిలు తగ్గించకపోగా ఏకంగా ఒకేసారి వినియోగదారులపై రూ.6073కోట్లు అదనపు భారాన్ని మోపిందన్నారు. వచ్చే నవంబరు నుండి జనవరి వరకు ఈ భారాన్ని మోయాలని, ఇప్పటికే విద్యుత్ బిల్లులు కట్టలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ చార్జిలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వానికి ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తారని ఆయన హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టరు ఢీకొని వ్యక్తి మృతి

- తండ్రికి గాయాలు

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని గండిరోడ్డు మూలవంక సమీపంలో శనివారం ఇసుక ట్రాక్టరు ఢీకొన్న ప్రమాదంలో కుమారుడు మృతిచెందగా.. తండ్రికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. వీరపునాయునిపల్లె మండలం మొయిళ్లచెరువుకు చెందిన వెంకటరమణారెడ్డి, ఆయన కుమారుడు బాలగంగాధర్‌రెడ్డిలు ఇరువురు పాడి ఆవులు కొనుగోలు చేసేందుకు చక్రాయపేటకు బైకులో బయలుదేరారు. మూలవంక సమీపంలోకి రాగానే ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టరు వీరి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో కుమారుడు బాలగంగాధర్‌రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. తండ్రి వెంకట రమణారెడ్డికి ఎడమకాలు విరిగింది. ప్రమాదానికి కారణమైన ఇసుక ట్రాక్టరు ఆపకుండా వెళ్లిపోయింది. పోలీసులు సమాచారం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒత్తిడిని ఎదుర్కొనేందుకు యోగా, ధ్యానం చేయాలి

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొనేందుకు క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయాలని అవేర్‌నెస్ ట్రైనరు ప్రేమానందరెడ్డి అన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆద్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌ను ఏ విధంగా మోటివేట్ చేయాలనే విషయంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం చెరుకూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబాయిని చంపిన కేసులో వ్యక్తి అరెస్టు

గోపవరం, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

ఈ నెల 22వ తేది మండలంలోని శ్రీనివాసపురంలో తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి మద్యం సేవించి తల్లితో గొడవ పడుతుండగా విషయాన్ని గమనించిన అతని బాబాయి తిప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి (48)ని కత్తెర పొడిచి హత్యచేసిన విషయం విధితమే. నాటి నుంచి కనిపించకుండా పోయిన భాస్కర్‌రెడ్డిని శనివారం బద్వేలు, నెల్లూరు రోడ్డు సరిహద్దు వద్ద ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సీఐ నాగభూషణం తెలిపారు. విచారణలో ముద్దాయి గురించి వివరిస్తూ తనకు వివాహం చేయాలని తరచూ తల్లిని వేధిస్తూ అప్పుడప్పుడు కొట్టేవాడని, దీంతో తన ప్రవర్తనకు భయపడి హతుని తల్లి తన చిన్నాన్న అయిన వెంకటసుబ్బారెడ్డి ఇంటికి వెళ్తుండేదని ఆ సమయంలో అక్కడికి తనను ఆయన తనను తరచూ తిడుతుడడంతో పాటు ఓ సారి తనపై చేయి చేసుకున్నాడని అది మనసులో పెట్టుకుని 22వ తేది రాత్రి జరిగిన గొడవలో కత్తెరతో పొడిచి హత్య చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ముద్దాయి వద్ద కత్తెరను స్వాధీనం చేసుకుని రిమాండ్ కొరకు కోర్టుకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

ఓబులవారిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాలను కొనసాగించారు. పదుల సంఖ్యలో అభిమానులు ఒక్కొక్కరు రూ.లక్ష చొప్పున పార్టీ సభ్యత్వ నమోదు కోసం విరాళాలు అందజేయడం జరిగింది. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించిన టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయాలు అనుగుణంగా సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి పట్టుదల అభినందనీయమని టీడీపీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి వికాస్‌రెడ్డి బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, గజేంద్ర నాయుడు, నరసింహ ప్రసాద్, రవి, రాజు, రాజా, రవీందర్‌నాయుడు, నాగరాజు, వాసుదేవరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బద్వేలు (కలసపాడు), అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

నియోజకవర్గంలోని కలసపాడు మండలం పిడుగుపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలలోకెళితే కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లెకు చెందిన గుడిమె గుర్రయ్య(27) గోపవరం మండలంలోని సెంచురీ ఫ్యాక్టరీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు పూర్తయిన అనంతరం రోజూలాగే తన తోటి ఉద్యోగి మౌలాలితో కలిసి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో పిడుగుపల్లి వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి మృతి చెందినట్లు మౌలాలి తెలిపారు.

పండుగలా సభ్యత్వ నమోదు

రైల్వేకోడూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా ఆదరిస్తున్నారని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవరాజపురం టిడిపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఐదు మండలాల నాయకులతో చర్చించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపికి అభిమానం రోజురోజుకు పెరుగుతుందని అందులో ఉత్సాహవంతంగా నమోదు కార్యక్రమానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రతి ఒక నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేసి రాష్ట్రంలో సభ్యత్వ నమోదును రైల్వేకోడూరును అగ్రస్థానంలో నింపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్,రాష్ట్ర యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, టిడిపి నాయకులు కమతం నాగరాజు, వెంకటేశ్వరరాజు, గడికోట సుబ్బరాయుడు, కట్ట కొండయ్య నాయుడు,మనోజ్ తిరుపాల్,తల్లెం రమణారెడ్డి,పందేటి వెంకటరామరాజు,మలిశెట్టి మురళీదర్ గౌడ్,అరవింద్,జుబేర్,పఠాన్ మౌలా సాలవ రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో శానిటరీ, డ్రైనేజీ సమస్యలేకుండా చూడాలి

సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు, అక్టోబరు 26 ప్రభాతవార్తః

స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డుమెంబర్లు, పంచాయతీ కార్మికులు మరియు శానిటరీ ఇన్స్‌పెక్టర్, మేస్త్రీలు,సచివాలయ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచి హబీబ్‌బాషా మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వీదులలో శానిటరీతో పాటు పరిశుభ్రతపై పంచాయతీ కార్మికులకు సలహాలు సూచనలు చేశారు. నాలుగు బ్లాకులుగా చేరి డ్రైనేజీ కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫాగింగ్‌ను రెగులర్‌గా నిర్వహించాలన్నారు. పట్టణంలో ఎక్కడ అపరిశుభ్రంగా ఉండరాదని అన్ని మార్గాలు శుభ్రంగాఉంచాలని కోరారు. అలాగే పారిశుద్ధ్యంపై కార్మికులు శ్రద్ధ వహించి పట్టణం పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డుమెంబర్లు సాంబశివారెడ్డి పరమేష్, నాగభూషణం, శ్రీనాధరెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, నాగరాజ,ఆబిద్, సచిన్, మల్లికార్జునరెడ్డి, రమణ, కాలేషా, పంచాయతీ కార్మికులు శానిటరీ ఇన్స్‌పెక్టర్, మేస్త్రీలు ప్రతాప్, భాస్కర్, రాము, సుహేల్, సచివాలయ సెక్రటరీలు, బావాజాన్, సంయుక్త, భారతి, గుణశేఖర్, శివాజీలు పాల్గొన్నారు.

మందుల దుకాణాల్లో డ్రగ్ ఇన్స్‌పెక్టర్, పోలీసులు తనిఖీలు

మెడికల్ షాపుల్లో తనికీలు నిర్వహిస్తున్న డ్రగ్ ఇన్స్‌పెక్టర్, సీఐ బందం

పీలేరు, అక్టోబరు 26 ప్రభాతవార్తః

పట్టణంలోని మందుల దుకాణాల్లో డ్రగ్ ఇన్స్‌పెక్టర్, పోలీసులు సంయుక్తంగా శనివారం తనికీలు నిర్వహించారు. నాలుగు రోజులు క్రితం స్థానికంగా ఇద్దరు విద్యార్థులు గంజాయి సేవించిన మత్తులో రైలు కిందపడి మతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో స్పందించిన జిల్లా స్థాయి ఉన్నతాధికరులు వెంటనే స్పందించి తగిన చర్యలకు ఆదేశాలు జారీచేశారు. పీలేరు పోలీసులు పట్టణంలోని అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులకు గంజాయి , ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలపై వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ జాగ్రత పరుస్తున్నారు. అదేక్రమంలో శుక్రవారం మదనపల్లె డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డి, అర్బన్ సీఐ యుగంధర్, ఎస్సై బాలకష్ణ, సిబ్బంది పట్టణంలోని మెడికల్ షాపుల్లో నిషేదిత మందులపై తనిఖీలు చేపట్టారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు

మైదుకూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఇప్పటి నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు త్వరితగతిన తమ,తమ సభ్యత్వాన్ని ప్రారంభించి. ముగించగలరని తెలియజేస్తూ, ప్రతి తెలుగుదేశం పార్టీ సభ్యుడికి 2 సంవత్సరాల కాలపరిమితిలో జరగరానిది,ఏదైనా జరిగితే 5 లక్షల రూపాయల బీమా పార్టీ ద్వారా చెందుతుంది, ఈ విషయాల్ని కార్యకర్తలకు చేరవేసి వీలైనంత ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాల్ని చేయించగలరు అని తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ వారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి

పెండ్లిమర్రి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ వారి అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని పెండ్లిమర్రి మండల విద్యాధికారి పి.సుజాత తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ వారి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం కడప వారి ఆధ్వర్యంలో పెండ్లిమర్రిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అమ్మ పేరుతో మొక్క నాటుదాం అనే కార్యక్రమానికి పెండ్లిమర్రి ఎంఈవోలు పి.సుజాత, గంగాధర్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బి.గంగాధర్ నాయక్ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లి పేరుతో మొక్క నాటడం చాలా మంచి పని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కేంద్ర సమన్వయకర్త మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజగోపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ చరిత్రను గోడలపై చిత్రీకరించాలి

-మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డికి వినతి

మైదుకూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

మైదుకూరు నియోజకవర్గం స్థానిక చరిత్రను పట్టణ రహదారి గోడల పై చిత్రీకరించాలని మున్సిపల్ కమిషనర్ యం.శ్రీనివాసులు రెడ్డికి రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య వినతి పత్రాన్ని కమిషనర్ కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర, అల్లాడుపల్లె వీరభద్ర స్వామి, సిద్దయ్య గారి మఠం, లంకమల అభయారణ్య అత్యంత ప్రసిద్ధి చెందిన కలివికోడి, రాయలసీమ పాలెగాళ్ల వ్యవస్థలో ఏకైక మహిళా పాలెగత్తె వస్నూరమ్మ, శ్రీ నాగ మల్లేశ్వర స్వామి కొండల్లోని బుద్ధిని పాదాలు, నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ మొండి భైరవ కొండయ్య స్వామి, సీఎల్ బావి, తెల్ల నీళ్ల కుంట, బ్రహ్మసాగర్, కేసి కాలువ, అంబతల్లి, యోద్దడుగు కనుము, చింతకుంట చెరువు, జాండ్లవరం కోట, ముక్కొండ దువ్వూరు చరిత్ర, వనిపెంట శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి గురించి విశేషాలతో కూడిన చిత్రపటాల రూపంలో చరిత్రను వర్ధమాన భవిష్యత్తు తరాలకు సులభంగా తెలపటానికి అవకాశం ఉందని తెలియజేశారు. తవ్వా వెంకటయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా బస్సు ప్రాంగణంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా చరిత్రను తెలపవలసిన అవసరం ఉందని సూచించారు. దీంతో నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులకు, చరిత్ర పట్ల, చరిత్రను కాపాడుకునే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తవ్వా కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కమిషనర్ మాట్లాడుతూ దీనిని మున్సిపల్ సమావేశంలో చర్చించి స్థానిక కవులు, రచయితలతో కూడా సంప్రదించి సాధ్యమైనంతవరకు చరిత్రను భావితరాలకు తెలియజేసే ప్రయత్నం చేస్తామన్నారు.

ఆర్.పి

సభ్యత్వం నమోదుతో పార్టీ బలోపేతం - ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవడం వల్ల పార్టీ మరింత బలోపేతం కాగలదని ఎమ్మెల్యే షాజహాన్‌బాసా తెలిపారు. శనివారం ఎమ్మెల్యే నివాసం వద్ద 2024 టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయంలో సభ్యత్వం తీసుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం నియోజకవర్గంలో తాను పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజల నుంచి సభ్యత్వ నమోదు చేయించడం జరిగిందన్నారు. రూ.లక్ష చెల్లిస్తే టిడిపిలో లైఫ్‌టైమ్ సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు. జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు తీసుకొని ప్రథమ స్థానంలో నిలబడాలని సూచించారు. సభ్యత్వ నమోదు చేసుకొన్నవారికి పార్టీలో భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పట్టణంతో పాటు రూరల్ మండలం, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఏ రాజకీయ పార్టీకి లేనంత సభ్యత్వ నమోదు తెలుగుదేశం పార్టీకి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తారన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలాంటివారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ శివరామ్‌ప్రతాప్, నాయకులు ఆర్ జె.వెంకటేష్, ఆర్‌కె.రామక్రిష్ణ, ఎస్ఎ.మస్తాన్, ఎస్ఎం.రఫి, నాదేళ్ళ శివ, మోడెంసిద్దప్ప, నీలకంఠ, జేసిబి మధు, వేణు, రంగస్వామినాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కెవికెలో రబీ పంటల సాగు పై అవగాహన మరియు శిక్షణ

-సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి యం.బాలకృష్ణ

మైదుకూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కెవికె ఒనిపెంటలో రబీ పంటల సాగుపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. డాక్టర్ యం.బాలకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ రబీ పంటలు అయినటువంటి మినుము, సునగ, వేరుశనగ, పంటల యొక్క సాగు మరియు యాజమాన్య పద్ధతుల పైన జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేశారు.పసుపు మరియు మిరప,అరటిలో ఎరువుల యాజమాన్యం పైన కూడా వివరించారు.సుధాకర్ పశువుల ఎరువు ప్రాముఖ్యత గురించి, కూడా తెలియజేశారు.ఎన్ రిచ్,కె రిచ్ లాంటి వాటిని పంటకు వాడుకోవాలని తెలియజేశారు. నర్సిరెడ్డి నానో డి ఏ పి,వేప చెక్క యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు డాక్టర్ శ్రీ విద్యారాణి యన్,శాస్త్రవేత్త విస్తరణ విభాగం, వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో వేసుకునే అంతర పంటలు వాటి ఉపయోగాలు, ఏ పంటలో ఏ అంతర పంటలు వేయాలి అని తెలియజేశారు. డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్,శాస్త్రవేత్త ఉద్యాన విభాగం,పసుపులో దుంప కుళ్ళు యాజమాన్యం గురించి, రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య, ఓబయ్య, అంజి రైతు సోదరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలకి ఎన్ఏఏసీఏ ప్రమాణం

కడప, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

అఖిల భారత విద్యా ప్రమాణాల మండలి(యుజిసి నాక్) వారు కడపలోని కేఎస్ఆర్ఎం కళాశాలకు ఏ+ గ్రేడ్ ఇవ్వడం వెనుక కళాశాల విద్యా ప్రమాణాలు, పరిశోధన మరియు శిక్షణలో చూపిన అంకిత భావానికి గుర్తింపు అని కశాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి అన్నారు. ఈ సంధర్భంగా కళాశాలలో ప్రత్యేక వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి ముఖ్య కారకులు మా సంస్థ అధినేతలు అయిన డాక్టర్ కందుల చంద్ర ఓబుళరెడ్డి మరియు వైస్‌చైర్మెన్ కందుల మదన్‌మోహన్ రెడ్డిల నిరంతర కృషి మరియు పర్యవేక్షణ మా విజయానికి ముఖ్య కారణంఅని అన్నారు. భాగస్వాములైన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరూ ఈ ఘనతకు హక్కు దారులని ఆయన పేర్కొన్నారు. ఈ విజయోత్సవంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ ప్రసాద్, డీన్‌లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విధ్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు బానిసకారాదు

- రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు నిర్లక్ష్యం తగదు - ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ షేక్ అహ్మద్

బద్వేలు అర్బన్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

నేటి సమాజంలో యుక్త వయసునుంచే యువత చెడు అలవాట్లకు బానిసలవు తున్నారని, దీని వలన వారు తొందరగా అనారోగ్యానికి గురవుతున్నారని నెల్లూరు అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యాధికారులు న్యూరో సర్జన్ డాక్టర్ రమణమూర్తి, మెదడు, వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఒబేద్ అహ్మద్‌లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదిన ప్రపంచ స్ట్రోక్ డేను పురస్కరించుకుని నెల్లూరు అపోలో స్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘవేంద్ర గ్రాండ్ మండపంలో బద్వేలు పట్టణంలోని పలువురు వైద్యులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో స్ట్రోక్ సమస్యలు వాటి నివారణ జీవనశైలి ఎలా ఉంటే స్ట్రోక్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ యువత జీవనశైలిలో మార్పులు రావాలని ప్రతి ఒక్కరూ మంచి అల వాట్లను పెంపొందించుకుని ఫాస్ట్‌ఫుడ్, మసాలా వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మోటారు వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అలాగే మితిమీరిన వేగం పనికి రాదని ఈ నేపథ్యంలో ఏవైనా ప్రమాదాలు తలకు గట్టిగా తగిలినపుడు కోమాలోకి పోయే ప్రమాదముందని కావున హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం మంచిదన్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగినా హెల్మెట్ ప్రాణానికి రక్షణగా నిలుస్తుందన్నారు. అనుకోని ప్రమాదాలు జరిగినపుడు నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత డాక్టర్లను సంప్రదించడం వలన సకాలంలో వారికి అవసరమైన వైద్యం అంది ప్రమాదం నుంచి బయటపడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితాన్ని గడపాలంటే మన మెదడు చాలా ప్రశాంతంగా ఉండేలా ఆహార నియమాలు పాటించాలన్నారు. అలాగే తలలో గడ్డలు,సయాటికా, వెన్ను నొప్పి ,డిస్క్ సమస్యలు పీడియాట్రిక్ న్యూరో సర్జరీ, వాస్కులర్ న్యూరో సర్జరీ,పక్షవాతం ,డీ కంప్రెషన్ లాంటి సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం అపోలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ ఒబేద్ అహ్మద్‌లను బద్వేలులోని వైద్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, హరికిరణ్‌కుమార్, క్రాంతికుమార్,దివ్య, కోట సుమన్, వైవి.సరస్వతి, వాసుదేవరెడ్డి, శివశంకర్, సాధక్, పెంచలయ్య, హరి క్రిష్ణ, నాగేంద్ర లతో పాటు అపోలో ఆసుపత్రి సీనియర్ మేనేజర్ రామాంజనేయరెడ్డి, ఎగ్జిక్యూటివ్ సుకుమార్‌తో పాటు బద్వేలు, పోరుమామిళ్లకు చెందిన పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన కమిషనర్

బద్వేలు అర్బన్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రజలకు అందించే వైద్య సేవలు, రికార్డుల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ ఫార్మశీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదరు ఆరోగ్యకేంద్రంలో తగినంతమంది సిబ్బందితో పాటు అన్ని పరీక్షలు, అధునాతన పరికరాల ద్వారా ఉచితంగా మందులు అందజేస్తారని, ఒక వేళ ఎవరికైనా టెస్టులలో తేడాలు ఉంటే స్పెషలిస్ట్ డాక్టర్‌ల ద్వారా టెలి మెడిసిన్ సౌకర్యం కూడా కలదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చుట్టుపక్కలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం డాక్టర్ శరత్ చంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బద్వేలు పురపాలక సంఘానికి రెండు అవార్డులు:బద్వేలు పురపాలక సంఘానికి రెండు అవార్డులు రావడం సంతోషకరమని మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి అన్నారు. ఇందుకు కృషిచేసిన మెప్మా సిబ్బందిని, బా ్యంకర్లను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మ రెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

శ్రీవారి ఆలయంలో విశేష పూజలు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, పబ్బతి సత్యనారాయణ సతీమణి దేవి, జలనీలశ్రీనివాసులు, సతీమణి రాజేశ్వరి, చెవుల వెంకటేశ్వర్లు సతీమణి నాగమణి, పాపిశెట్టి వీరాంజనేయులు సతీమణిరాజేశ్వరి, కనకాయల సుబ్బారెడ్డి, సతీమణి లక్ష్మిదేవి, యాదళ్ల నాగేశ్వరరావు సతీమణి కుమారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయ నిర్వాహకులు వి.వి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మినరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):

మండలంలోని వల్లెరవారిపల్లె వెలసిన స్వయంభు లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో ఆశ్వీయుజ మాసం నాలుగవ శనివారం సందర్భంగా లక్ష్మినరసింహస్వామికి ఆలయ పూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జాము నుంచే భక్తులు వచ్చారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ కార్తీక మాసంలో కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు. అలాగే భక్తులు మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న పాడిపంటలు, అలాగే అనుకున్న ఫలితాలు వస్తున్నాయని పలువురు భక్తులు పేర్కొన్నారు. అనంతం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రొద్దుటూరుకు చెందిన వస్త్ర వ్యాపారవేత్త గోపవరం వెంకట రామయ్య, సతీమణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యంత్ర 2K24

పులివెందుల రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన యంత్ర 2K24 కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ ఎన్.వి.వెంకటరమణ, ఉద్యాన కళాశాల ప్రిన్సిపల్ రామాంజనేయరెడ్డి, బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్‌లు విచ్చేసి వర్క్‌షాప్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ ఎన్.వి.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

ప్రతి ఒక్కరు సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శ్రీచైతన్య కళాశాల ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. పాఠశాలలో సైబర్‌నేరాల నివారణలో యువత పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సుమారు 50మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్సై తిరుపాల్‌నాయక్ ఈ కార్యక్రమానికి విచ్చేసి పరిశీలించారు.

నైపుణ్యంతో మరిన్ని పతకాలు సాధించాలి

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త ః

విద్యార్థులు నైపుణ్యంతో మరిన్ని పతకాలు సాధించాలని డైరెక్టరు ప్రొఫెసర్ గుప్తా అన్నారు. సీఎస్ఈ ఈ1 విద్యార్థిని సువర్ణ ఈనెల 14 నుండి 18వరకు గోవాలో జరిగిన 33వ నేషనల్ బెచర్ ప్రెస్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. దీంతో డాక్టర్ బాలగోవిందు తివారి ఏపీ పవర్‌లిఫ్టింగ్ జట్టు కోచ్, మేనేజరుగా వెళ్లారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్యమిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసనల హోరు

- 29న ఎన్‌టిఆర్ వైద్యసే ట్రస్ట్ కార్యాలయం వద్ద మహాధర్నా

లక్కిరెడ్డిపల్లె,అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఈ వైద్య సేవ పథకంలో 17ఏళ్లుగా పని చేస్తున్న వైద్య మిత్రలు, టీం లీడర్లు, ఆఫీసు అసోషియేట్లు, జిల్లా మేనేజర్, ట్రస్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. పథక నిర్వహణ బాధ్యతలను ఇన్సూరెన్స్‌లోకి అప్పచెప్పుతున్న తరుణంలో ప్రస్తుతం పని చేస్తున్న వారందరినీ యధావిదిగా కొనసాగించాలన్నారు. ఉద్యోగ భద్రతను కల్పించాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్హతలను సంబంధించి నిర్వహించిన పరీక్షలపై హైకోర్టు నందు నడుస్తున్న వాజ్యంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాడర్ కల్పించాలన్నారు. ఈ లోగా సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 29వ డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్టు కార్యాలయం వద్ద మహాధర్నా చేయడం జరుగుతుందని లక్కిరెడ్డిపల్లె ఏరియా ఆసుపత్రి వైద్య సేవ ఉద్యోగులు ముక్తకంఠంతో తెలిపారు.

పారపట్లలో రీ సర్వేపై గ్రామసభ

కలికిరి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

మండలంలోని పారపట్ల పంచాయతీలో శుక్ర, శనివారాలు డిప్యూటీ తహసీల్దారు లావణ్య ఆధ్వర్యంలో రీ సర్వేపై రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఇందులో గతంలో జరిగిన రీ సర్వేపై రెవెన్యూ సమస్యలపై 50 అర్జీలు వచ్చాయి. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వో నరేష్‌కుమార్, సర్వేయర్ విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కస్టడీలో వున్నా ముందస్తు బెయిల్ కోరడం సబబే

(కాదనడం ఐపిసి సెక్షన్ 438 స్ఫూర్తికి విరుద్ధమని వివరణ)

(ముంబై హైకోర్టు)

బద్వేలు లీగల్, అక్టోబరు 26 ప్రభాతవార్త :

కస్టడీలో వున్న వ్యక్తి మరో కేసులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ముంబై హైకోర్టు తెలిపింది. ఒక కేసులో నిర్బంధంలో వున్న వ్యక్తి తనను మరో కేసులో అరెస్టు చేసే అవకాశం వుందని భావించే విషయంలో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పటికే అతను నిర్బంధంలో వున్నాడన్న కారణంతో ముందస్తు బెయిల్ దరఖాస్తును తిరస్కరించడం సరికాదని అప్పటి జస్టిస్ ఎస్.జె.జమాదార్ ధర్మాసనం పేర్కొనింది (అమర్ ఎస్ మూల్‌చందాని ఎదిరి స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర విత్ ఇంటిరిన్ అప్లికేషన్ నెం.3704 ఆఫ్ 2023 ఇన్ యాంటిసిపేటరీ బెయిల్ అప్లికేషన్ నెం.2801 ఆఫ్ 2023) కేసులో ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) కస్టడీలో వున్న ఓ వ్యక్తి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్ పై హైకోర్టు ఈ తీర్పునిచ్చింది. ఓ బ్యాంకు కుంభకోణం కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించగా ముందస్తు బెయిల్ కోరడంలో ప్రధాన ఉద్దేశ్యం అరెస్టు కాకుండా ఉండటమని, కానీ నిందితుడు ఇప్పటికే కస్టడీలో వున్నందున ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేయడం అర్థ రహితమని ప్రాసిక్యూషన్ తరుపున న్యాయవాది వాదించినప్పటికీ ఒక కేసులో కస్టడీలో వున్నంత మాత్రాన భారతీయ శిక్షా స్మృతి (ఐపిసి సెక్షన్-438) క్రింద మరో కేసులో ముందస్తు బెయిల్ కోరడంలో తప్పు లేదని నిందితుని తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించగా అనేక కేసులు ఎదుర్కొంటున్న ఒక వ్యక్తి ఒక కేసులో విడుదలైన వెంటనే మరొక కేసులో అరెస్టు అయ్యే అవకాశం వున్నందున ముందస్తు బెయిల్ కోరడంలో తప్పు లేదని అప్పటి న్యాయమూర్తి జస్టిస్ జమాదార్ పేర్కొన్నారు. మొదటి కేసులో సాధారణ (రెగ్యులర్) బెయిల్ క్రింద విడుదలయ్యే వరకూ ముందస్తు బెయిల్ కోరకూడదనడం భారత శిక్షాస్మృతి సెక్షన్-438 యొక్క స్ఫూర్తిని దెబ్బతీయడమేనని హైకోర్టు అభిప్రాయపడింది.

గుడికూల్చివేతకు జెలిటిన్ స్టిక్స్

సరఫరా చేసిన ఇద్దరు అరెస్టు

అరెస్టు చూపుతున్న దృశ్యం

మదనపల్లెక్రైం/ములకలచెరువు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

ములకలచెరువు సమీపంలోని కనుగొండలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం కూల్చివేతకు జెలిటన్ స్టిక్స్ సరఫరా చేసిన ఇద్దరిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లె డిఎస్‌పి కొండయ్యనాయుడు, సిఐ రాజారమేష్, ఎస్ఐ గాయత్రి మీడియాకు తెలిపిన వివరాలు మేరకు జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో ఈనెల 14న మొలకలచెరువులో అభయాంజనేస్వామి ఆలయాన్ని పేకిలించిన ఆరుమందిని ఇదివరకే జిల్లా ఎస్‌పి కార్యాలయంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసల్లో గుడి కూల్చివేతకు నాలుగు జెలిటిన్స్‌స్టిక్స్ సరఫరా చేసిన సత్యసాయిజిల్లా తనకట్లు మండలం, టి.సదుంకు చెందిన వెంకటనారాయణ(27), షేక్ ఈదుల్లా(34)లు గతంలో అక్కడ ఆగిపోయిన ఓ క్వారీలో తెచ్చిన నాలుగు జెలిటిన్‌స్టిక్స్‌లో రెండు మొలకలచెరువు వద్ద కొనుగొండలో గుడికూల్చివేతకు ఉపయోగించారన్నారు. గుడి కూల్చివేతకు ఉపయోగించారన్నారు. ఆలయ పూజారి హరినాథ్ యాదవ్‌కు చెన్నకేశవ స్వామి గుడి ఉండేదని ఓర్వలేక అభయాంజనేయస్వామి గుడి పూజారి విద్యాసాగర్ కుట్రపన్ని గుప్త నిధుల ఉన్నాయని నమ్మించి కూలిపించాడన్నారు. ప్రధాన నిందితుడు హరినాథయాదవ్ మద్య విబేధాలకు కారణం ప్రబుత్వం అందించే పదివేల రుపాలయు నిందితుడు పొందాలని ఆలయాన్ని పేకిలించి తిరిగి మరమ్మత్తులు చేసి అభయాంజనేయస్వామి ఆలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలన్నదే ఈ కుట్రకు కారణం అన్నారు. అయితే కూల్చడం వేనుక ఎలాంటి మత్తస్థుల ప్రమేయం లేదని డిఎస్‌పి తేల్చి చెప్పారు.

మంచినీటి బోరుకు కొత్త మోటారు ఏర్పాటు

కలికిరి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పెద్దఎల్లంపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి నవాజుల్లాలు గ్రామంలోని రక్షిత మంచినీటి బోరుకు కొత్త మోటారు అమర్చి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామంలో రక్షిత మంచినీటి బోరు మరమ్మతులకు గురి కావడంతో మంచినీటి సమస్య పరిష్కరించాలని స్థానికప్రజలు సర్పంచ్ దృష్టికి తేవడం జరిగింది. ఈ సమస్యను సర్పంచ్ మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శనివారం కొత్త మోటారు ఏర్పాటు చేయడంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

బాల్య వివాహాలపై అవగాహన - సీపీవో రామలక్ష్మి

ఓబులవారిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:

బాల్య వివాహాలపైన విద్యార్థి తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల సరక్షణ అధికారి పి.రామలక్ష్మి మాట్లాడుతూ కంప్యూటర్ల యుగంలో కూడా విద్యార్థులు తల్లిదండ్రులు బాల్య వివాహాలు ప్రోత్సహిస్తున్నారని పట్టణాలలో లేకపోయినా పల్లెల్లో బాల్య వివాహాలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాగా చదివించి ఉన్నతమైన విద్యను అందించాలన్నారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాలలో వివాహం చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు సుజాత, పవిత్ర, సుధాకర్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరు మంది అరెస్టు

- ఒకరికి జైలు శిక్ష

రాయచోటి, అక్టోబరు 26, ప్రభాతవార్త:

రాయచోటి యూ/జి పోలీసు స్టేషన్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలో డ్రంకన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆకుతోట రెడ్డప్ప, పట్నం కుమార్ ఆచారి, నాగూరు మహమ్మద్ రఫీ, షేక్ ఖాదర్‌బాషా, ఉదయగిరి ఖాదర్ వల్లీ, షేక్ మస్తాన్, అబ్బవరం ప్రసాద్, కిలారీ ప్రసాద్, అమరాజిత్ సహాని, వంగిమలళ్ల భాస్కర్, దేరంగుల శ్రీనివాసులు అనే వారిని రాజశ్రీ స్పెసల్ జ్యుడీషియల్ సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వారి ముందు హాజరుపరచగా, మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10500 జరిమానా విధించినట్లు మరియుకుప్పగల్లు రామకృష్ణకు 30 రోజులు జైలు శిక్ష విధించినట్లు సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.